# కాంగ్రెస్‌కు ఎందుకు ఓటెయ్యాలి

- జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట, మే 1: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని గద్దెనెక్కి, ఇప్పుడు మాట మారుస్తుందని అలాంటి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ప్రశ్నించారు. బుధవారం మండలంలోని పాలెంలో మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని విచారం వ్యక్తం చేశారు. కల్యాణలక్ష్మి, వృద్ధాప్య పింఛన్లు రూ.4 వేలు, మహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న రూ.2,500 ఏమయ్యాయని ప్రశ్నించారు. డిసెంబర్ 9న పథకాల అమలుపై సంతకం చేస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డికి కలం దొరకడం లేదా అని ఎద్దేవా చేశారు. హామీలు, పథకాలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క ఓటు వేసిన అది బూడిదల పోసిన పన్నీరు వలే అవుతుందని, మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి ఎంపీలను గెలిపిస్తేనే పథకాలు అమలు చేస్తామని కొత్త గళం ఎత్తుకున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు రాములుయాదవ్, నాగన్నసాగర్, అయ్యన్న, రవీందర్‌రెడ్డి, తిరుపతయ్య, ఖాజామొయినుద్దీన్, శ్రీనూజీ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంరక్షణ బీజేపీతోనే సాధ్యం

- కేంద్ర మంత్రి మురుగన్

పెబ్బేరు/వనపర్తి మే 1: దేశాన్ని రక్షించేది బీజేపీ ప్రభుత్వమేనని కేంద్ర మత్స్య శాఖ మంత్రి మురుగన్ పేర్కొన్నారు. ఉమ్మడి పెబ్బేరు మండలంలో చేపట్టిన బీజేపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని బుధవారం కేంద్ర మంత్రి శ్రీరంగాపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూలు ఎంపీ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను అభినందించారు. ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ శ్రీరంగాపురంలోని రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డితో కలిసి శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లో పర్యటించారు. అలాగే వనపర్తి మండలంలోని కడుకుంట్ల, సవాయి గూడెంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

- పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ
- విస్తృతంగా ఎంపీ ఎన్నికల ప్రచారం

పెబ్బేరు, మే 1: నాగర్‌కర్నూలు బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ పేర్కొన్నారు. బుధవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎంపిక చేసిన అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ మేధావి అని, ఆయనను గెలిపిస్తే వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుమతి, పార్వతి, నాయకులు సాయినాథ్, మేకల ఎల్లయ్య, గోవర్ధన్‌రెడ్డి, సాయిరెడ్డి, బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌ఎస్‌పీని పార్లమెంట్‌కు పంపించడమే లక్ష్యం

ధరూరు, మే 1: పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గొంతుకను వినిపించేందుకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను ఢిల్లీకి పంపడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ కుటుంబం కదం తొక్కుదామని జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మన్నాపురంలో మాజీ సర్పంచ్ మహెబూబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలతో అందరినీ ముంచిన కాంగ్రెస్‌కు త్వరలోనే మొట్టికాయ తినిపించే అవకాశం దేవుడు మనకిచ్చాడని, మే 13న అందరం మన అండ అయిన కేసీఆర్ కారు గుర్తుకే ఓటెయ్యాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

గోపాల్‌పేట, మే 1: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కమార్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం రేవల్లి మండలంలోని చెన్నారంలో పార్టీ నాయకులు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేశారు. ఉన్నత చదువు చదివి, ఉన్నత ఉద్యోగం చేసి వదలి పెట్టి, ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంకల సేనాపతి, మాజీ సర్పంచ్ రమేశ్, నాయకులు రాములు, ఎండీ సత్తార్, మద్దిలేటి, పెద్దరాములు, చిన్న బీరయ్య, నాగిరెడ్డి, శ్రీను, సుధాకర్, కుర్మయ్య, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

### చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, మే 1: నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పార్టీ నాయకులు ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని పెద్దదగడలో గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులను బీఆర్‌ఎస్ నాయకులు కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దామని పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ అభివృద్ధి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే సాధ్యమన్నారు. గతంలో ఆయన గురుకుల కార్యదర్శిగా ఉండి పేద విద్యార్థులకు ఎంతో తోడ్పాటునందించి గురుకులాల్లో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రవీణ్‌కుమార్‌ను ఆశీర్వదించి గెలిపించుకుందామని గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు, ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్, మండల ఇన్‌చార్జి ప్రకాశ్ పాల్గొన్నారు.



మన్నాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి



చెన్నారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-

**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**

# పార్లమెంట్ ఎన్నికలకు అదనపు బ్యాలెట్లు సిద్ధం

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, మే 1: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బరిలో 19మంది అభ్యర్థులు పోటీలో నిలిచినందున అదనపు బ్యాలెట్ యూనిట్లు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోదాములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్న ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం ఎన్నికల బరిలో 19మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండేసి బ్యాలెట్ యూనిట్లు పెట్టాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లకు ఎఫ్‌ఎల్‌సీ చేసి సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎఫ్‌ఎల్‌సీ సందర్భంగా ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, ఎంసీసీ నోడల్ అధికారి పద్మావతి, సీ సెక్షన్ సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు కుమారస్వామి, శంకర్, త్రినాథ్, పరమేశ్వరాచారి పాల్గొన్నారు.



అదనపు బ్యాలెట్లు సిద్ధం చేస్తున్న ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

### గ్రూప్-1 పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీ చర్యలు

జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాటు చేసే కేంద్రాల్లో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలో టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నిర్వహణకు ఏర్పాటు చేయనున్న పరీక్షా కేంద్రాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మర్రికుంటలోని గిరిజన సంక్షేమ పాఠశాల, చాణక్య హైస్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. అలాగే గ్రూప్-1 పరీక్ష నిర్వహించడానికి ఆయా పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలపై అక్కడి అధికారులతో ఆరా తీశారు. సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అన్ని సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు గురించి చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్, బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, చీఫ్ సూపరింటెండ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### హోం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తి

వనపర్తి జిల్లాలో హోం, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను మే 3నుంచి 8వ తేదీవరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికలు, రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఫైనల్ ఓటరు జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశామని, ఓటరు స్లిప్‌ల పంపిణీ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధులు, అత్యవసర సేవల సిబ్బందికి 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్‌లో ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు

### బీఆర్‌ఎస్‌కే మాదిగల మద్దతు

- టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గేర్ హుస్సేన్

ఉండవెల్లి, మే 1 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకే మాదిగల మద్దతు ఉంటుందని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్ బల్గేర హుస్సేన్ పేర్కొన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తాలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్న ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ సీట్ల కేటాయింపులో మాదిగ సామాజికవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఒక సీటు కూడా కేటాయించకుండా విస్మరించిందన్నారు. తెలంగాణ సీఎం మాదిగల ద్రోహిగా భావించి మాదిగ సామాజికవర్గం బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్‌ఎస్ గెలుపునకు టీఎస్ ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్, సుమన్, నరేశ్, నవీన్, అలంపూర్ మండల అధ్యక్షుడు జయన్న పాల్గొన్నారు.

### సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

- సైబర్ క్రైం డీఎస్పీ సత్తయ్య

గద్వాల అర్బన్, మే 1: ప్రస్తుత సామజిక మాధ్యమాలలో వస్తున్న సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ సత్తయ్య పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో బుధవారం సైబర్ నేరాలకు సంబంధించి పలు విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్‌నేరాలపై ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సైబర్ సెల్ అధికారి రాజు, టౌన్-2 ఎస్సై రాము ఉన్నారు.

### కాంగ్రెస్ నేతలపై కేసు నమోదు

నమస్తే ఎఫెక్ట్

కొత్తకోట, మే 1: మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి భయంతో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మండలంలోని నాటవెళ్లి పెద్దతండా, భూత్కుర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఫొటోలతో కూడిన గోడగడియారాలను ఇటీవల ఇంటింటా పంపిణీ చేసింది. ఈ విషయంపై ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు జెడ్పీ వైస్ చైర్మన్ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బీచుపల్లి, పాండునాయక్, రాజునాయక్, ధర్మానాయక్, జంపానాయక్, మేఘానాయక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

### అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ వాయిదా

గద్వాల, మే1: ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామాకాల భర్తీ కోసం గురువారం నిర్వహించాల్సి ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలతో తుదిజాబితా విడుదల, లాటరీ ప్రక్రియ నిర్వహణ తేదీని వాయిదా వేశామని తదుపరి తేదీని త్వరలో తెలియజేస్తామని కలెక్టర్ సంతోష్ ప్రకటనలో తెలిపారు.

### కాంగ్రెస్‌పార్టీ నుంచి బహిష్కరణ

మల్దకల్, మే 1: మండలంలోని విఠలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ షేక్షావలిని బుధవారం పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆ పార్టీ నియోజకర్గ ఇన్‌చార్జి సరిత పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినిపై సోమవారం అసభ్య పదజాలంతో వాట్సాప్ మేసేజ్‌లు చేయడంతో షేక్షావలిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇవన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా పార్టీ అధిష్టానం షేక్షావలిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు పేర్కొన్నారు.

### యువకుడి మృతి

ఉండవెల్లి, మే 1 : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం కర్నూల్ జిల్లాకు చెందిన ఖాదర్ భాషా కుమారుడు ఖదీర్(20) మంగళవారం ఇంట్లో బయటకి వెళ్తానని చెప్పి వెళ్లాడు. రాత్రి అయిన కొడుకు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఖదీర్ స్నేహితులకు ఫోన్‌చేసి వాకబు చేసిన రాలేదని సమాధానం ఇచ్చారు. కుటుంబ సభ్యులు బుధవారం ఉండవెల్లి మండలం పుల్లూరు శివారులోని వెతకగాగని గుంతల్లో పడి మృతి చెందినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బ్యాలెట్ యూనిట్ల సేకరణ

- కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 1: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సేకరించినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కార్యాలయ ఆవరణలోని పాత ఈవీఎం గోడౌన్ నుంచి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో తీసుకున్నట్లు తెలిపారు. ఎంపీ ఎన్నికల నిర్వాహణకు అదనంగా అవసరమైన 896 బ్యాలెట్ యూనిట్లు తీసుకొని మొదటి విడుత చెకింగ్ ప్రక్రియ ఆరుగురు ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు ఆర్డీవో రాంచందర్, తాసీల్దార్లు మంజుల, ఎన్నికల విభాగ పర్యవేక్షకుడు నరేశ్ పాల్గొన్నారు.



బ్యాలెట్ యూనిట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

### ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 3, 4, 5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్లను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరికీ 79 గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో, 80 అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టరేట్‌లోని జి-45 జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలట్ అర్హత గలవారందరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

- జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో ఎర్రజెండావిష్కరణ

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని బుధవారం జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లోని మున్సిపాలిటీలు, వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్, యూటీఎఫ్ తదితర కార్మిక సంఘాల నేతృత్వంలో మేడే సందర్భంగా ఎర్రజెండాను ఎగురవేశారు. వివిధ రంగాల కార్మికులతో సమావేశమై కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపాలిటీలు, గ్రామాల్లో అంగన్‌వాడీలు, ఆశకార్యకర్తలు, హమాలీలు, ఆయా రంగాల కార్మికులతో భారీ ర్యాలీలు నిర్వహించారు.



ఉండవెల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్మిక నాయకులు

-నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, మే 1

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794